


బుక్కా భరిణి
బుక్కా కులస్తుల (కృష్ణ బలిజ) చిరునామాల పట్టిక
తాడి వెంకటస్వామి
కురుమద్దాల కుటుంబరావు
బుక్కా ఐక్య వేదిక
రాజమహేంద్రవరం



బుక్కా భరిణి
టెలిఫోన్
నెంబర్స్
అడ్రస్
తాడి వెంకటస్వామి
కురుమద్దాల కుటుంబరావు
ప్రచురణకర్తలు:
తాడి వెంకటస్వామి, కురుమద్దాల కుటుంబరావు
8-15-17/4, వంకాయల వారి వీధి,
రాజమహేంద్రవరం.

టైటిల్ పేరు	:	బుక్కాభరణి
ప్రథమ ముద్రణ	:	ఆగష్టు 2018
వెల	:	అమూల్యం
ముద్రణ	:	అమరనాథ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్
టైటిల్ డిజైన్	:	బాబా గ్రాఫిక్స్ రాజమహేంద్రవరం
డి.టి.పి.	:	శ్రీ ప్రీతి డిజిటల్స్
ప్రతులు		1500
కావలసినవారు	:	తాడి వెంకటస్వామి కురుమద్దాల కుటుంబరావు 8-15-17/4, వంకాయలవారి వీధి రాజమహేంద్రవరం 98664 95126 98664 56538

అంకితం



కీ॥శే॥ తాడి శ్రీరామమూర్తి గారు
కీ॥శే॥ శ్రీమతి బుల్లి రావాయమ్మ గారు



కురుమద్దాల వెంకట నారాయణ గారు
కీ॥శే॥ శ్రీమతి సీతా రావమ్మ గారు

స్నేహం సేవకు అంకురమయింది

బుక్కాల యోగక్షేమాన్ని తెలిపే వేదిక గాని సంస్థ గాని లేదు. శుభకార్యానికో, దినకార్యానికో వెళ్ళినప్పుడే తెలుస్తుంది. మనవాళ్ళ క్షేమ సమాచారం లేదంటే లేదు. అవసరంగా విషయాన్ని చెప్పాలన్నా, అత్యవసరంగా మాట్లాడాలన్నా ఫోన్ నెంబరు ఉండదు. అంచెలంచెలుగా ఎంక్వయిరీ చేసి ఆ ఫోన్ నెంబరు సంపాదించాలి. ఆపద అయినా ఆనందం అయినా అంతే సంగతి. ఈ లోటును భర్తీ చేయడానికి సమన్వయ లోపాన్ని అధిగమించడానికి పరిష్కారంగా మన సంఘీయుల చిరునామాలు మొబైలు నెంబర్లతో పుస్తకం తీసుకురావాలనేది మా ఈ ప్రయత్నం. ఇక వెంకటస్వామి, కుటుంబరావులమైన మా గురించి చెప్పుకుంటే 1975 నుంచి వ్యాపారపరంగా కలిసాము. దాంతో కొత్త చివుళ్ళు తొడిగింది. మా స్నేహం తరిగిందికాదు, శిఖరంగా పెరిగింది. 1980లో ఒకసారి మన సంఘీయుల చిరునామాలను పుస్తకంగా వేద్దామనే ప్రయత్నం జరిగి ఒట్టిపోయింది. కారణాలు అనేకం మా మదిలో ఆలోచనకు అంకురార్పణ అయ్యాక చిగురు తొడిగిన కార్యశీలతకు కర్త కర్మ క్రియల్లో ముఖ్యకర్త తాడి చంద్రశేఖరరావుగారు. ఆగిపోయివున్న ఈ రథానికి దొర్లించటానికి సమాయత్తపర్చారు చంద్రశేఖరరావుగారు (బేబీరావు) వారికి హృదయపూర్వక కృతజ్ఞతాంజలి. చాలా విషయాలు మాకు ఎదురయ్యాయి. ధీరువులా వెనుదిరగక ముందుకు పోయాం. కష్టానికి తగిన ఫలితం మీ చేతుల్లో ఉన్న పుస్తకమే సాక్ష్యం.

రాజకీయాలకతీతంగా చేపట్టిన కార్యాచరణ యిది. మన సంఘీయుల్ని కలిసినప్పుడు కొందరు ప్రోత్సాహపరిచారు. అలా చిరునామాలు సేకరించడం దానితోపాటు సంఘానికి సమాజానికి మంచి చేసిన వార్ని పరిచయం చేయబూనే పని కూడా చేపట్టాం. పుస్తక ప్రచురణ అనగానే ఖర్చుల భారం. ఆ బరువును కొంత తగ్గించుకొనేలా దానిలో ప్రకటనలను కూడా వేయాలనుకున్నాం. దానికి కొందరు ముందుకు వచ్చి మాకు చేయూతను అందించారు. వారి సహకారం మరువలేనిది. చేపట్టిన ఈ ప్రాజెక్టును త్వరగానే పూర్తి చెయ్యాలనుకున్నాం. సమయం ఎక్కువ తీసుకుంది. ప్రకటనకర్తలకు అసౌకర్యం కలిగుంటుంది. మిత్రులు స్నేహితులు మన సంఘీయులు సహృదయంతో అర్థం చేసుకొని పుస్తకం వెలుగులోనికి తేవటానికి మాకు పూర్తి సహకారం ఇచ్చినందుకు కృతజ్ఞతలు.

నాడీ జాతకం ఎడిటర్ డా. తాడి కోదండరామ్ గార్కి టైటిల్‌ను సూచించటానికి అక్షరాల కాంతిని జతచేసి ఇచ్చిన శ్రీ మాదేటి అమ్మిరాజు గారికి పుస్తకం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శ్రీ ప్రీతి డిజిటల్స్ వారికి, ముద్రణతో మక్కువ పెంచిన శ్రీ అమరనాథ్ ఆఫ్‌సెట్ వారికి, మోహన్ పబ్లికేషన్స్ శ్రీ ఆకుల రామచంద్రరావు (రాంబాబు) గారికి మా ధన్యవాదాలు.

తమ అమూల్యమైన సందేశాలతో పుస్తకానికి వన్నె తెచ్చారు. వారందరికీ మా ప్రత్యేకమైన కృతజ్ఞతలు. మా ప్రయత్నంలో ఎందరో చేదోడు వాదోడుగా వుండి సహకరించిన ఆప్తమిత్రులెందరో వారందరికీ మా నమస్కారాలు, ప్రణామాలు.

మీ

కురుమద్దాల కుటుంబరావు, తాడి వెంకటస్వామి

"భక్తికి ముక్తి కారకులు బుక్కాలు"

సామాజిక పునరేకీకరణ జరగాల్సిన సమయంలో సామాజిక పునర్విభజన జరుగుతుంది. భారతదేశం అనే పదాన్ని స్వాతంత్ర్యం రాకముందు గొప్ప లౌకిక దేశం అని అనలేం. ఎందుకంటే, ఎన్నో రాజ్యాలు సామ్రాజ్యాలు విడివిడిగా పాలన చేసాయి. ఒకర్ని ఒకరు కొల్లగొడుతూ ఒకరిపై ఒకరు పెత్తనం చెలాయిస్తూ, ఒకరి రాజ్యాన్ని ఒకరు ఆక్రమిస్తూ ఒకరి సామ్రాజ్యంపై మరొకరు దాడి చేస్తూ యుద్ధాలు చేస్తూ మనుష్యులను తమకు అనుకూలంగా పావులుగా బానిసలుగా మలుచుకొని పాలించారు. నిచ్చెన మెట్లు కుల వ్యవస్థలో అణచివేతను వివక్షతను చిన్నచూపును అధిపత్యంతో అమలుచేసారు. 'రాజు' ప్రాపకంలో తెలిసిన వాళ్ళు తెలివితో ముందుకు పోయారు. వాళ్ళంతా పై వాళ్ళు అయిపోయారు.

కులం మనుగడలో వ్యవస్థ కూరుకుపోయిందో సమాజం కులం పాగా వేసిందో చెప్పడం కష్టం. పాలకుల అనుకూలతను కులం పావుగా మారిపోయింది. పాలితుల్ని బోయీలూగా మార్చి ఆ పల్లకిలో పాలకులు ఊరేగుతున్నారు.

కుల పోరాటాల్లో కూరుకుపోకుండా బ్రతుకుదెరువు దారిలో వ్యాపార మార్గంలో పయనిస్తున్నారు. ఆ క్రమంలోనే చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయాలు చేస్తున్నారు. వారే బుక్క / బుక్కాలు, ఇంకొంచెం వివరణగా చెప్పుకుంటే కృష్ణబలిజ. గోదారి తీర ప్రాంతంలో... అయితే వాణి వైశ్యులనడం కద్దు...

సామాజిక ఆర్థిక పరిస్థితులకనుగునంగా కులం గణనీయమై హక్కుల ప్రాతిపదికకు వేదిక అయింది. కులాన్ని ప్రస్తావించకుండా ప్రోత్సహించకుండా గమనిస్తున్న కాలం యిది. కులం గొప్పనే కాకుండా కుల మానవీయతను కుల ఔన్నత్యాన్ని కుల పోకడను ఆ కుల సంఘీయులే చాటుకోవలసిన పరిస్థితి, అయితే సమాజంలో జరుగుతున్న వివక్షత వింత కులపరంగానే కాదు ఆర్థిక పరంగా రాజకీయ పరంగా ప్రశ్నించడానికి, విద్యా విషయంలో అసమానత ఉద్యోగ విషయంలో అన్యాయం జరుగుతున్నప్పుడు కుల ఐక్యత తప్పక దోహదపడే విషయం.

నిన్న మొన్నటి చరిత్రలో పౌరుషాగ్నిలో నిప్పులు కురిపించిన ఘనత ఉంది. కవి సార్వభౌముడు శ్రీనాధుడు రచించిన "పల్నాటి వీర చరితము"లో కత్తి పట్టి

శౌర్య పరాక్రమాలలో రాజ్యసుభిక్షతకు పౌర రక్షణకు కంకణబద్ధులైన వారు బుక్కా సంఘీయులు. ఇంకా కాకతీయుల కాలంలోను, విజయనగర సామ్రాజ్యంలోను బుక్కా సంఘీయులు శౌర్యశక్తి ప్రతాపాలు చరిత్రగతిలో నిలిచి వున్నాయి.

వైదిక సాంప్రదాయాన్ని అనుసరిస్తూనే విభిన్నతకు పెద్దపీట వేయడంలో శిఖరాగ్రాన నిలుస్తారు బుక్కా సంఘీయులు. ఆర్యవైశ్యుల మాదిరి కనిపించే వీరి ఆచార వ్యవహారాలన్నీ వారిని పోలిన రీతిగానే ఉంటాయి. వారు శాఖాహారులు, వీరు మాంసాహారులు. సంస్కృతీకరణ చెందిన కులస్తులు కనుకనే అనేక రంగాలలో అవలీలగా ఆయా స్థానాల్లో ఉన్నతీకరించుకున్నారు. విద్య, వైద్య, సేవ, రాజకీయ రంగాలలో ఒక సుస్థిరతను సాధించారు.

సంస్కృతీకరణతో సమాజంలో ఉన్నత భావాలతో ఉత్కృష్ట స్థితికి వెళ్ళిన వారిలో బుక్కాలు ఒకరని చెప్పే చారిత్రక సాక్ష్యాలు ఎన్నో ఉన్నాయి. చరిత్ర ఉంది. చరిత్రకు కావాల్సింది మాత్రం ఐక్యమయ్యే ఏకతాగుణం. చెల్లాచెదురుగా ఉన్న బుక్కా సంఘీయులను ఒక తాటిపైకి తెచ్చే ప్రయత్నం ఇంకాస్త ముమ్మరం కావాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఒకటి కావలసిన తరుణం ఇది.

భారతీయ సమాజంలో దైవారాధనకు ప్రముఖమైన స్థానం ఉంది. వాటిలో పూజలు నిత్యకృత్యం. హిందూ సాంప్రదాయ రీతుల్లో పసుపు కుంకుమకిచ్చే చోటు అనన్యసామాన్యం. పూజాద్రవ్యాల్లో బుక్కా "కులాలు" "కుంకుమలు" అతి ముఖ్యం. జీవాత్మకు, పరమాత్మకు ప్రీతికరమైన పరిమళమైన "విభూదే". ఈ బుక్కా పరమాత్ముని చెంతకోసం అదే ముక్తికోసం. ఆత్మ విమోచన కోసం మనిషి విముక్తికోసం ఉ పయోగపడే పూజా ద్రవ్యం బుక్కా భగవంతుని అనుగ్రహం కోసం ఆరాటపడే మనుషుల అవసరతగా ఉపయోగించే పూజాద్రవ్యంలోని బుక్కా అనే కుల నామంతో ఆధ్యాత్మిక శక్తికి బుక్కాలు అలవాలం కావడం దైవిక వరం.



సందేశం

మొదలుపెట్టినచోటే ఆగిపోతే అది ప్రగతికి చిహ్నం కాదు. దినదినాభివృద్ధితో ఆధ్యాత్మిక మార్గానికి బాటలు వేస్తూ ఎన్నెన్నో రంగాలకు తమ మేధస్సును శ్రేయస్కరం చేస్తున్న బుక్కా సంఘీయుల సమాచారాన్ని ఒకేచోట ప్రోది చేయడం ముదావహం. దేశ ఔన్నత్యాన్ని సమాజ సంక్షేమానికి కృషిచేసిన మహనీయులు సంఘీయుల్లో ఉండటం ఎంతో గర్వకారణం. అందరి చిరునామాలు సేకరించి మాలగా గుదిగుచ్చి సంఘీయులకే అందించినా, అది సమాజానికి మంచి ఉపయుక్తం. ఇంతమంచి పనికి మూల కారకులైన కుటుంబరావు, వెంకటస్వామిలిరువురూ అభినందనీయులు.

దేవనశెట్టి
నాగేశ్వరరావు

సందేశం



సజాతీయులు గణతికెక్కారని గణించడం కాదు, కాని ఒకచోట కూర్పు చేయడం అన్నది చాలా బాధ్యతాయుతమైన పని. కుల గణాంకాలు మొదలయ్యాక క్షేమ సమాచారానికే కాదు బంధుత్వాల మధ్య ఆపేక్షకు ఆప్యాయతకు ఓ చక్కని బంధాలు అంకురించటానికి ఆలంబన అవుతుంది.. అంత మంచి పనిని మిత్రద్వయం కుటుంబరావు, వెంకటస్వామిలు చేయబూనటం హర్షణీయం. లిఖించడం మొదలుపెట్టాకే చరిత్రకు సర్వకాలీకులు ఎవరనేది తెలుస్తుంది. బుక్కా కులస్తులకే కాదు వారితో సయోధ్యను స్నేహాన్ని నెరుపుతున్న వారందరికీ ఇది అవసరం.

డా॥ పిల్లాడి
పరమహంస

సందేశం



బెజవాడ కాశీవిశ్వేశ్వరరావు

శక్త్యానుసారం సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన ఇద్దరు మిత్రుల కృషి బుక్కా సంఘీయుల చిరునామాల సంకలనం. 'బుక్కా భరణి'. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత అందుబాటులోనికి వచ్చినా పుస్తకం యొక్క అవసరత విశిష్టమైనది. బుక్కా సంఘీయుల ఫోను నెంబర్లు చిరునామాలను గ్రంథస్తం చేయడం ఆ కోవలోనిదే. మంచి సమాచారాన్ని నిక్షిప్తం చేసిన సేకరణకర్తలు కుటుంబరావు, వెంకటస్వామిలు ప్రశంసనీయులు. సంఘీయుల కోసం చిత్తశుద్ధితో చేసిన చిరునామాలు సేకరణ ఉత్తమ సేవకు అద్దం పట్టే విషయం.

సందేశం



కురగంటి సతీష్
మాజీ కార్పొరేటర్



శ్రీమతి కురగంటి ఈశ్వరి
కార్పొరేటర్

సామాజిక రాజకీయ ఆర్థిక సేవారంగాలలో తమదైన ముద్రతో ముందుకు పోతున్న బుక్కాల చిరునామాలు ఒకచోట చేర్చటం అనిర్వచనీయం. బాధ్యతను ముంజేతి కంకణంగా కట్టుకొని ఎందరెందరో బుక్కా సంఘీయుల సమాచారాన్ని అద్దరికి చేర్చిన మిత్రద్వయం కుటుంబరావు, వెంకటస్వామిలు అభినందనీయులు.



సందేశం

అరవ సురేష్‌కుమార్
మాజీ కార్పొరేటర్

రాజమహేంద్రవరం అంటేనే సాహితీ సాంస్కృతిక రాజధాని. కళలు, వృత్తులు, ఆలోచనలు, సాహిత్యం వీటితో సంఘ జీవనం ఎంతగా పరిఢవిల్లుతుందో ఇక్కడ జీవనం చేస్తున్న వివిధ మతస్తుల కులస్తుల అన్యోన్యతను గమనిస్తే ఇట్టే తెలుస్తుంది. అనేక భావ స్ఫోరకాలకు బంధుత్వ పోకడలకు బహుముఖ వేదిక రాజమహేంద్రవరం. భిన్న కులాలు విభిన్న కలయికలతో గోదావరి గలగలతో గొంతెత్తి పాడుకునే లౌకిక నినాదం. ఆ స్ఫూర్తితోనే బుక్కా సంఘీయులు తమ స్థిర నివాస చిత్రాలు (చిరునామాలు) అచ్చు వేసుకోవడం ఆనందదాయకం. అందానికి అలంకరణలు దిద్దుకోవడాన్ని భావం నేర్పితే, ఆలోచన అక్షరీకరించుకోవడాన్ని నేర్పింది. చరిత్రను లిఖించుకోవడాన్ని అవగాహన నేర్పింది. ఆ క్రమం నుంచి వచ్చిందే 'బుక్కా భరణి' పుస్తక ప్రచురణకర్తలు కుటుంబరావు, వెంకటస్వామిలకు అభినందనలు.


సందేశం



డా॥ తాడి కోదండరామ్

బెజవాడ, అరవ, ఆకుల, తాడి, పిల్లాడి, మామిడిపల్లి, కురగంటి, పిల్లాడి, ముప్వా, కురుమద్దాల, ఏలూరు, వెంగలశెట్టి, దేవనశెట్టి వంటి వంశస్తుల ఖ్యాతితోపాటు అరవ ఆదినారాయణమూర్తి లాంటి స్వాతంత్ర్యయోధులు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహనీయుల సంస్మరణ ప్రతి పేజీలో కనిపిస్తుంటే ఇంతమంది బుక్కా సంఘీయులా అనే మీమాంసను పటాపంచలు చేసిన 'బుక్కాభరణి' పుస్తకంసామాజిక అవగాహనపరుల రూపిణి, మంచి ఉపయుక్త గ్రంధావళిగా రూపొందించిన ప్రచురణ కర్తలు కుటుంబరావు, వెంకటస్వామిలకు శుభాకాంక్షలు.

సందేశం



బెజవాడ రంగారావు
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్
కమిటి కార్యనిర్వహణ
కార్యదర్శి

కలసి ఉందాం, కలుపుకుంటూ పోదాం అనే కమ్మని వైఖరులున్న బుక్కా సంఘీయుల నూతన ఆలోచన 'బుక్కా భరణి' చక్కని పేరుతో సంఘీయుల చిరునామాలు. సమాజం కోసం సంఘీయుల కొరకు దేశం కోసం కృషి చేసిన త్యాగధనుల చిత్రమాలికతో పుస్తకం వెలువరించడం శుభపరిణామం. వెలిగే దీపం నుంచి వెయ్యి దీపాలు వెలిగించుకోవచ్చు. మంచి ప్రయత్నం మహోన్నత లక్ష్యాలు చేరుకునే పనికి ఊతం కావచ్చు. సంఘ ఐక్యతకు సంఘస్తుల సమీకరణకు ఎంతో కొంత సేవ చేయాలనే ఆశయంతో ఇద్దరు మిత్రులు మంచి సంకల్పంతో పూనుకొన్న ప్రయత్నమే 'బుక్కా భరణి'. పరుల కోసం జీవించే వారి జీవితమే జీవితం అన్న స్వామి వివేకానందుని స్ఫూర్తి భావితరానికి సూచిక అవుతుందని విశ్వసిస్తూ...

అభినందనలతో...

సందేశం



బెజవాడ రాజ్‌కుమార్
కార్పొరేటర్

అన్ని రంగాలలో అన్ని సేవలలో మన సంఘీయులు మిళితమై ఉండటం బుక్కా సంఘీయులకు గర్వకారణం. ఇంత మంచి కృషికి కారకులైన కుటుంబరావు, వెంకటస్వామిగార్లకు అభినందనలు.

అభినందనలు



తరగదు మన చరిత్ర కరగదు మన ప్రతిభాశీలం. బుక్కా సంఘీయుల చరిత్ర గోదావరి తీరం వెంబడి నిత్య ప్రవాహంలా పారుతూనే ఉంటుంది. ప్రచురణ కర్తలకు శుభాకాంక్షలు

– తాడి చంద్రశేఖరరావు



శుభాభినందనలు

వెలకట్టలేని విషయాలు, విలువైన సంగతులతో 'బుక్కా భరణి'ని విడుదల చేస్తున్న మిత్రులు శ్రీయుతులు కుటుంబరావు వెంకటస్వామిలకు శుభాభినందనలు.

– తాడి వెంకట్రావు

అభినందనలు



అరవ రమణరావు

మన సంఘీయుల చిరునామాల
సమాచారాన్ని తొలిసారిగా ప్రచురిస్తున్న
మీకు శుభాభినందనలు.

అభినందనలు



ఆధునిక తరానికి పాత తరం వారి చరిత్ర
వివరాలతో తెస్తున్న 'బుక్కా భరణి'
ప్రచురణ కర్తలకు శుభాకాంక్షలు.

పిల్లాడి ప్రసాద్, పెద్దాపురం
సామర్లకోట బుక్కా సంఘం
ప్రెసిడెంట్

శుభాభినందనాలు



చరిత్రను అవలోకించడమే కాదు, చరిత్రను గ్రంథస్తం చేయడం అవసరం. బుక్కా సంఘీయుల చిరునామాలు, చరిత్రను మొదటిసారిగా తెస్తున్న మిత్రద్వయం కుటుంబరావు, వెంకటస్వామిగార్లకు శుభాభినందనాలు.

మామిడిపల్లి రాజా
వరప్రసాద్ (రాజా)
పాలకొల్లు

అభినందనలు



గోదారంటే ఎంత ఘనత ఉందో బుక్కా సంఘీయులకు అంత గొప్పతనం ఉంది.
అది చరిత్ర చెప్తున్న సత్యం. దానిని వెలుగులోకి తెస్తున్న శ్రీయుతులు కుటుంబరావు, వెంకటస్వామి గార్లకు అభినందనలు.

కురుమద్దాల రామారావు
ధవళేశ్వరం

అభినందనలు



పూర్వ చరిత్రను ప్రస్తుత చరిత బుక్కా సంఘీయుల సేవలలో ఇమిడి ఉందన్న నిజాన్ని వెలికితెచ్చే ఘనత,లో 'బుక్కా భరణి'ని విడుదల చేయడం హర్షణీయం.

మామిడిపల్లి రామకృష్ణ

అభినందనలు



తరగదు మన చరిత్ర కరగదు మన ప్రతిభాశీలతం. బుక్కా సంఘీయుల చరిత్ర గోదావరి తీరం వెంబడి నిత్య ప్రవాహంలా పారుతూనే ఉంటుంది. ప్రచురణ కర్తలకు శుభాకాంక్షలు.

పి.వి.వి.
సూర్యనారాయణ

అభినందనలు



వెలకట్టలేని విషయాలు, విలువైన సంగతులతో
'బుక్కా భరణి'ని విడుదల చేస్తున్న మిత్రులు
శ్రీయుతులు కుటుంబరావు వెంకటస్వామిలకు
శుభాభినందనలు.

తాడి రంగారావు
కాకినాడ

అభినందనలు



ఆధునిక తరానికి పాత తరం వారి చరిత్ర
వివరాలతో తెస్తున్న 'బుక్కా భరణి'
ప్రచురణకర్తలకు శుభాకాంక్షలు

– అధ్యక్షులు : బుక్కా యువజన సంఘం,
రాజమహేంద్రవరం

ఆకుల త్రినాథ పాప సాయి


అభినందనలు



చరిత్రను అవలోకించడమే కాదు, చరిత్రను గ్రంథస్తం చేయడం అవసరం. బుక్కా సంఘీయుల చిరునామాలు, చరిత్రను మొదటిసారిగా తెస్తున్న మిత్రద్వయం కుటుంబరావు, వెంకటస్వామిగార్లకు శుభాభినందనాలు.

తాడి రంగప్రసాద్
హైద్రాబాద్

అభినందనలు



గోదారంటే ఎంత ఘనత ఉందో బుక్కా సంఘీయులకు
అంత గొప్పతనం ఉంది. అది చరిత్ర చెప్తున్న సత్యం.
దానిని వెలుగులోకి తెస్తున్న
శ్రీయుతులు కుటుంబరావు, వెంకటస్వామి గార్లకు
అభినందనలు.

అరవ శ్రీనివాస్

అభినందనలు



వెలకట్టలేని విషయాలు, విలువైన సంగతులతో
'బుక్కా భరణి'ని విడుదల చేస్తున్న మిత్రులు
శ్రీయుతులు కుటుంబరావు వెంకటస్వామిలకు
శుభాభినందనలు.

అరవ మురళీకృష్ణ
ప్రముఖ న్యాయవాది

మన మహనీయులు

గోదావరితో కలిసి సంగమించాం. గౌతమితో మురిసి ఉప్పొంగాం. కష్టాల కలిమలలో కలిసి నడిచి పయనించాం. ఎన్నెన్నో కడగండ్లను అధిగమించాం. సంతోష సాగరంలో తడిచి తన్మయులైనాం. అందంతో మనమై హక్కుల కోసం నినదించాం. దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యంలో రణనినాదం చేసాం. ఈ దేశ ఆర్థిక పరిపుష్టికి మనమూ భాగమైనాం. ఈ దేశ సంపద సౌభాగ్య సీమలో మనమూ పాలివారమైనాం. ప్రజల మధ్య ఉంటూ ప్రజా అవసరాలలో, వస్తు విక్రయాల్లో చేదోడు వాదోడుగా నిలుస్తున్నాం. శ్రమైక జీవన సౌందర్యాన్ని ఆస్వాదిస్తూనే, అనుభవిస్తూనే ఆపన్నతతో అసహాయుల చెంత నిలుస్తున్నాం. భారతీయతను భిన్న మనస్థత్వ కలయికతో రాగద్వేషాలకు అతీతంగా సమభావంతో తోటివారిపట్ల, ఇరుగు పొరుగువారితో మైత్రీభావంతోబీప మెలుగుతూ ప్రజలకు మెరుగైన సేవ చేసే లక్ష్యంతో రాజకీయాల్లో భాగస్వాములం అవుతున్నాం.

అనేక జాతులు కులాల వర్గాల సమ్మిళితం మన సమాజం. ఏ కుల కట్టుబాట్లకు గౌరవ మర్యాదలకు ఆటంకం లేకుండా కలిసి జీవిస్తున్న అపూర్వ సహోదర తత్త్వంతో జీవిస్తున్న సన్నిహిత సహృదయ స్నేహవాత్సల్య కాంక్షాపరులమైన బుక్కా సంఘీయులు తమ శక్తియుక్తుల్ని, ఆలోచనల్ని, ధర్మాన్ని, సౌభ్రాతృత్వాన్ని అసిధారగా కీర్తించుకోవడమే కాదు, అవగాహనా దిశగా నేటి తరానికి అందించే లక్ష్యంతో 'మన మహనీయులు' మన సంఘీయులే స్ఫూర్తిదాయకమై నిలుస్తారు.

అరవ ఆదినారాయణ :

అరవ ఆదినారాయణ దేశభక్తి పరాయణతకు మారుపేరు. స్వాతం త్ర్యోద్యమంలో పాల్గొని రెండేళ్ళు కారాగారవాస శిక్ష. శిక్షానంతరం సెంట్రల్ జైలు నుంచి ఇంటి వరకు వేలమందితో ఊరేగింపు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నాయకత్వంలో 'అరవ'కు లభించిన అపూర్వ గౌరవం.

అరవ తిరుపతిరావు :

ఆస్తిని సద్వినియోగ పర్చాలనే ఆలోచన ఉంటే సరిపోదు. ఆచరుణ చేసి చూపారు. అరవ తిరుపతిరావుగారు. తన భార్య మంగాయమ్మ పేరుతో ట్రస్టు

ఏర్పాటుచేసి, మన సంఘీయులకు ధారాదత్తం చేసారు. కాంగ్రెసు అభిమాని కావడంతో ఆయన ఇల్లే కార్యక్షేత్రం అయి ఆయన జీవితానంతరం కూడా కాంగ్రెసు పార్టీ కార్యకలాపాలకు ఆ ఇల్లు వేదిక అయింది. తదనంతరం పరిణామాల్లో సంఘీయుల శుభకార్యాలకు, మరిన్ని సేవలకు నెలవయ్యింది. పూర్వోత్తర వైభవానికి ఆ స్థలం డెవలప్‌మెంటు కమిటి కసరత్తు చేయాల్సిన కార్యోన్ముఖత ఉంది.

పిల్లాడి రుద్రయ్య :

విద్యావినయ సంపదకు కొలువైనవారు పిల్లాడి రుద్రయ్య. ఈయన హయాంలో చిన్న ఫ్యాన్సీ షాపు వ్యాపారం. తన ముగ్గురి మగ పిల్లల్ని మెరికల్లా పెంచారు. పెద్ద కుమారుడు ఆంజనేయులు షాపు నిర్వహించేవారు. రెండో కుమారుడు ఆదినారాయణ ఓల్డ్ బియ్యే చేసి రెవిన్యూ శాఖలో పెద్ద ఉద్యోగిగా అవకాశం వచ్చినా తండ్రి రుద్రయ్యగారి మాట కోసం మానుకున్నారు. ఉద్యోగం కోసం దూరప్రాంతాలు పోవడం ఇష్టం లేని తండ్రిమాటకు జవదాటకుండా ప్రభుత్వ ఉద్యోగం వద్దనుకున్న మనిషి. మూడో కుమారుడు పట్టాభి భార్య మగ పిల్లాడ్ని కని చనిపోయింది. మళ్ళీ పెళ్లి చేసే ప్రయత్నంలో ఆ బిడ్డను తానే సాకి విద్యాబుద్ధులతో గొప్ప వ్యక్తిని చేసారు. వ్యాపారం వృద్ధి చేస్తుంది విద్య ఉన్నతుల్ని చేస్తుందని గాఢంగా నమ్మిన వారు రుద్రయ్యగారు, ఆయన వారసులు అందరూ వైద్యరంగంలో ఉండి సమాజసేవలో కీలక భూమిక పోషిస్తున్నారు.

ఆకుల సుబ్బారావు :

రాజమండ్రి మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేసింది కొద్దికాలమైన ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర వేసారు, శ్రీ ఆకుల సుబ్బారావు. నాలుగు పర్యాయాలు మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రజల మధ్య నుంచి గెలిచి ప్రజాసేవకు ఒక గుర్తింపును తీసుకొచ్చారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా ఒక పర్యాయం రాజమండ్రి ప్రజల మన్ననలు అందుకున్నారు. తొలితరం ప్రజా సేవకులు. కలం – పాళీ పెన్నులకు పెట్టింది పేరు రాజమండ్రి. దానిలోకి వాడే ఇంకు 'పెరఫెక్ట్' మరియు 'ఐడియల్' ఇంకుల తయారీదారులు శ్రీ సుబ్బారావు.

ఆకుల పాపారావు :

సాధారణంగా సాగిపోతుంటే పెద్దగా విశేషముండదు, ఏ రంగంలో నైనా అది వ్యాపారం రంగం కానీయండి రాజకీయ రంగమనండి, కళారంగమైనాసరే,

విభిన్నంగా ఉండేవాళ్లు కాస్త ఎక్కువ శ్రమపడాలి. ఎక్కువ కష్టాలు ఎదుర్కోవాలి. అలాంటి వంశస్థులు 'ఆకుల' వాళ్ళు. బుక్కా సంఘీయుల్లో చాలామంది స్వాతంత్ర్యం అనంతరం అందరూ కాంగ్రెసు పార్టీ అనుయాయులే. అయితే ఆకు పాపారావుగారు మాత్రం కమ్యూనిస్టు పార్టీ వీరాభిమాని. మామూలుగా చాలామంది కుడిచేతి వాటం, అదే ఎడమచేత్తో పని చేసారా పుర చేయగాళ్ళని కాస్త వెటకరించడం చేస్తాం. వామపక్షవాదులు అయితే కష్టాల పాలే అయ్యారు, తమ సిద్ధాంత ఆచరణ కార్యశీలత వల్ల. అలా పాపారావుగారు కూడా పోలీసు ఇక్కట్లు ఎదుర్కొని ప్రజా అభ్యుదయానికి పాటుపడిన ఆదర్శమూర్తి.

ఆకుల నాగేశ్వరరావుగారు పాపారావుగారి తనయుడు. అలంకరణకు ఆతిధ్యమిచ్చే కళాప్రియుడు. ప్రపంచంలో నిత్యనూతన ఆవిష్కరణలకు ఫ్యాషన్ రంగంలో పేరిస్ పెట్టింది పేరు. మన దేశంలో అయితే బొంబాయి ఆ ఫ్యాషన్‌లను దొరకపుచ్చుకుంటారు. అరవై ఏళ్ల కిందటే అక్కడి అలంకరణల వస్తు సామాగ్రిని ఆ నగరానికెళ్ళి పర్చేస్ చేసేవారు. మన వ్యాపార సంస్థల పేర్లన్నీ దేవుడు నామధేయాలతో నడపడం మన ఆనవాయితి. కొత్తగా ఆలోచించడమంటే ఇదే ఇంద్రలోక కాంతామణులు 'రంభ ఊర్వశి మేనక' గోల్డు కవరింగ్ షాపులు వీళ్ళవే. ఇప్పటికీ అదే బాణీతో విభిన్నంగా నిర్వహిస్తున్న ఘనత వీరిదే. నాగేశ్వరరావుగారికి మరో ఆణిముత్యాల్లాంటి హాబీ ఉంది. ఫోటోగ్రఫీ. ఛాయా చిత్ర గ్రాహకుల్లో రాజమండ్రిలో ప్రముఖులనదగిన వారిలో వీరొకరు.

బెజవాడ వెంకన్న :

బెజవాడ వెంకన్న అండ్ సన్స్ అంటే రాష్ట్రవ్యాప్త పేరు కలిగిన ఏజెన్సీస్, నిత్య వాడుక వస్తువులకు చిరునామా. బ్రాండెడ్ పేస్టులు, సబ్బులు, పౌడర్లు బ్రష్‌లు, బ్యాటరీలు, టార్చ్‌లైట్లు తదితర వస్తువుల్ని మోస్తరు పెద్ద చిన్న షాపులకు విక్రయించే డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీ. ఆ తర్వాత అంతే పేరు ప్రఖ్యాతులు స్టేషనరీ రంగంలోను పేరు సంపాదించుకున్నారు. నియమబద్ధత నిబద్ధతకు విలువలను ఇచ్చి, వ్యాపారాన్ని నిలబెట్టుకున్నారు. ఎంతెలాంటే ఇప్పటికీ ఎస్.ఆర్ఎమ్.టి. వాళ్ళకి రాష్ట్రంలో ఉన్న వాళ్ళ అన్ని బ్రాంచీలకు బెజవాడ వెంకన్న అండ్ సన్స్ స్టేషనరీ లోనే పుస్తకాలు కొని వినియోగిస్తారు. ఇదేదో సాంప్రదాయం కాదు. సగౌరవం సంస్థకు ఇస్తున్న అభిమానం, నాణ్యత నమ్మకం. విలువలకు కట్టుబడిన విజయ రహస్యం.

బెజవాడ వెంకటేశ్వరరావు :

నిజాయితీగా వ్యవహరించడం, నిక్కచ్చిగా ఉండటం, కచ్చితత్వంతో మెలగడం అంటే మాటలు కాదు. న్యాయబద్ధతకు ధర్మబద్ధతకు ప్రాణం పెట్టడం మంచికి సచ్ఛీలతకు నిదర్శనం. అలా నడుచుకొనే బ్రిటిష్ పాలనలో రైల్వే కోర్టు మేజిస్ట్రేట్‌గా బెజవాడ వెంకటేశ్వరరావుగారు పనిచేసారు. కాంగ్రెసు పార్టీలో అనేకానేక పదవులు నిర్వహించి తన వ్యక్తిత్వంతో ఆయా పదవులు నిర్వహించి తన వ్యక్తిత్వంతో ఆయా పదవులకు వన్నె తెచ్చిన బెజవాడ రంగారావు ఆయన కుమారుడే. మద్దూరి అన్నపూర్ణయ్య సేవా సమితి వ్యవస్థాపక కార్యదర్శిగా స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి ఆశయాలను ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందుకు తీసుకువెళుతున్నారు శ్రీరంగా.

అరవ సుబ్బరాజు :

దీపావళి వస్తే 'శివకాశి' తయారు చేసిన బాణాసంచి ఎంత పాపులరో రాజమండ్రిలో "అరవ సుబ్బరాజు" బాణాసంచికి అంత పాపులారిటి ఉంది. తారాజువ్వలు, మతాబులు, చిచ్చుబుడ్డులు, సిసింద్రీల్లో వాడే పటాసు, గంధకం, బొగ్గు తదితర ముడి సరుకుల అమ్మకాలకు పెట్టింది పేరు. సంవత్సరం పొడువునా మందుగుండు సామాగ్రిని విక్రయించడం అరవ సుబ్బరాజుగారి ప్రత్యేకత. ఎక్స్‌ప్లోజివ్ లైసెన్సుతో పెద్ద వ్యాపారం చేసిన ఘనాపాటి శ్రీ సుబ్బరాజు. ఆకాశంలో తారల్లోకి దూసుకుపోయే మిరుమిట్లు గొలిపే జువ్వలు – నేలపై దడేల్ దడేల్ శబ్దాలతో పేలే బాంబులు ప్రేలుతున్నంత కాలం అరవ సుబ్బరాజు బాణాసంచి కాంతులూ జిగేల్ మంటూనే ఉంటాయి.

అకుల గంగయ్య :

వ్యాపారం అంటే ఒక లాభార్జన మార్గం. సర్వత్రా వినేమాట కాదని రుజువు పరచిన మహామనిషి ఆకుల గంగయ్యగారు. జీవిక కోసం వ్యాపారం ఒక మార్గం అనుకొని జీవించారు. కనుకనే ఆపన్నులకు ఒక మారుపేరుగా నిలిచారు. మొదట్లో ప్రతిరోజూ సాధువులకు, భిక్షగాళ్ళకు భోజన వసతి సమకూర్చి అన్నార్తుల నోళ్ళల్లోకి నాలుగు మెతుకులు అందించి ఆకలిలేని సమాజం కోసం తపన పడ్డ అమృతంగ మయుడు. అన్నార్తుల ఆకలి దప్పికలు తీర్చిన మానసీయుడు.

దయాబాయి :

ఆధ్యాత్మికంగా అతివలు విప్లవాత్మ రీతిలో దేవుణ్ణి ప్రేమిస్తూ, దైవికంగా కొలుస్తూ ప్రేమాన్వితకమైన రీతిలో సుమధుర గానంతో కొలిచిన మీరాబాయి మనకు తెలుసు. కుటుంబ బాధ్యతల్ని భవ బాంధవ్యాల్ని త్యజించి సాధుపుంగవులుగా మారిపోవడం మనకు తెలిసిన మగ ప్రపంచంలో ఇదే రీతిలో స్త్రీలూ కాషాయ వస్త్రధారణ చేసి సంసారిక జీవితాల నుంచి వైదొలగి మఠాల్లో ఉండి దేవుణ్ణి ఆరాధించడంలో కూడా మన సంఘీయస్త్రీ దయాబాయమ్మగారు ముందున్నారు. మన రాజమండ్రి సాధుస్త్రీమఠంలో చేరిన వనిత. ఆమె బెజవాడ గంగరాజుగార్కి మేనకోడలు. చిన్న ప్రాయంలోనే సాధుత్వాన్ని స్వీకరించి తరించినవారు.

దేవనశెట్టి బాబూరావు :

మద్యం పేరు వింటేనే మద్యపాన ప్రియులకు రుచిమత్తులా ముంచి కొచ్చేస్తుంది. దానిచుట్టూ ఉన్న సంగతులు గమ్మత్తు పరుస్తాయి. అలాంటిదే ఇది. గోదావరి గట్టు ప్రక్కనున్న 'లాహోస్పిన్' హెూటల్ (పాత మహాలక్ష్మి)ని ఆనుకొని ఉ ండేది ఓ బార్ & రెస్టారెంట్. ముద్దు గుమ్మలతో సర్వ్ చేయించడం నాట్య ప్రదర్శనలతో రసరమ్యం చేసారు దేవనశెట్టి బాబురావుగారు. ఈ బార్‌లో నేపాలీ భామలు సర్వర్లుగా అతిధులకు ఆనందం పంచేవారు. యాభై ఏళ్ళముందే విలక్షణంగా ఆలోచించడంలో ముందుండడం గొప్పతనమే.

ఆకుల సూరయ్య :

ప్రగాఢమైన విశ్వాసం దైవిక భావం ఒక, మంచి జరుగుతుందనే నమ్మకం. మంచి జరిగిందనే ఉద్దేశం మనలో గట్టిగా ఉంటే నమ్మకాన్ని బలంగా విశ్వసిస్తూ ఉంటాం. ఒకరి వాక్కు ఆశీర్వాదకరమౌతుంది. ఒకరి దీవెన శుభమిచ్చే వరమవుతుంది. ఒకరి చేతి ద్వారా అందుకుంటే మంచి లాభమవుతుంది. మంచి జరగాలని అంతా శుభ సూచికం కావాలని ఆకాంక్షించే శ్రీ ఆకుల సూరయ్యగారి ద్వారా (ఎక్కౌంటు బుక్స్) చిట్టా, ఆవర్జా పుస్తకాలు కొనుగోలు చేసి వారి ఆశీస్సులు పొందటం ఇప్పటికీ, ఆయన హస్తాల మీదుగా అందుకొని ఆయన ఆశీస్సులు అందుకొని నమస్కరించటం విశేషమే.

(ప్రస్తుతమైతే కారులేని ఇల్లు లేదు. ఆనాడు స్టేటస్ సింబల్. అర్ధశతాబ్దం క్రిందట రాజమండ్రి టౌన్ మొత్తం మీద ముగ్గురికి ఉండేవి కార్లు. ఆకుల సూరయ్యగారి అబ్బాయి గోపాలకృష్ణ గారికొకటి. బిజి అనే మాదేటి భీమేశ్వరరావుగార్కి రెండోదుంటే, ఛార్మినార్ సిగరెట్లు డీలరు తోట సత్యంగార్కి మూడోది ఉండేది. ఆకుల గోపాలకృష్ణ గారిది రాయల్ మెయింటినెన్స్)

బెజవాడ కాశి విశ్వేశ్వరరావు :

భక్తిభావనలతో ముక్తి కొరకు వ్రతాలు ఉపవాసాలతో దీక్ష బూనడం అధ్యాత్మికతతో గొప్ప శక్తిని కనుగొనడం మహనీయం. తెలుగు నేలపై అయ్యప్పస్వామిని ప్రతిష్టింపచేసి అయ్యప్పమాలతో 40 రోజులు కఠిన వ్రత నియమాలు ఆచరించి కేరళలోని 'శబరిమలై' కొండకు పోయి 'మాలను' విరమింప చేయడం లాంటి ఆచార్యకత్వాన్ని 36 ఏళ్ళపాటు గురుస్వామిగా వేలాదిమంది స్వాములకు మాలధారణ చేసి ఆదిస్వామిగా నిలిచారు శ్రీ బెజవాడ కాశి విశ్వేశ్వరరావు. ప్రతిష్టాత్మకమైన ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు కార్యదర్శిగా, లయన్స్ క్లబ్ నాయకునిగా, అనేక సంఘాల్లో కార్యదక్షత కలిగిన నాయకునిగా ఆయన వెలుగొందుతున్నారు.

పిల్లాడి పరమహంస :

సమృద్ధి సంవృద్ధిలో మన సంఘీయులు సమభాగం కావడం అంటే చరిత్ర స్థానంలో మన భాగం ఎంతో ఉంది. డాక్టర్ పిల్లాడి పరమహంస వైద్యాన్ని సేవాభావంతో తప్ప ధన వ్యామోహంతో నిర్వహించకపోవడం ఉత్తమ సేవా ధర్మానికి నిదర్శనం. రాజమండ్రి నగరంలో అతికొద్దిమంది ఉత్తమ వైద్యుల్లో వారూ ఒకరు కావడం మన అదృష్టం కాదు మన సంఘీయుల్లోని ఆదర్శభావం. డబ్బులు గుంజి వైద్యం చెయ్యరు, రోగం కుదిర్చి స్వస్థత చేకూర్చడం మాత్రం చేస్తారు. బుక్కా సంఘీయుల్లో మొట్టమొదట వైద్యులుగా నమోదు కావడమే కాదు మంచి వైద్య చికిత్సలు అందిస్తారనే కీర్తి శిఖరాల్లోకి వెళ్ళడం మనకు గర్వకారణమే. సుమారు '4' డివిజన్లులోని పేద వర్గాలకు మధ్య తరగతి ప్రజలకు "అందుబాటు"లో ఉండి కార్పొరేటు పోకడలకు పోకుండా క్లారిటీతో వైద్య చికిత్సలు అందించడం డాక్టర్ పరమహంస గారి ప్రత్యేకత.

అరవ మురళీకృష్ణ :

దారి తప్పనితనాన్ని తరతరాలుగా అందిపుచ్చుకుంటూ ధర్మాన్ని ఆచరణ మార్గంలోకి తెస్తూ జ్ఞానాన్ని, దైవాన్ని, వైద్యాన్ని, న్యాయాన్ని అవలోకించుకుంటూ వికాశశీలురుగా విశ్వాసశీలురుగా రాణిస్తున్నారు మన సంఘీయులు. సుమారు ముప్పై వసంతాల క్రితం న్యాయ పరిరక్షణ కోసం న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. అరవ మురళీకృష్ణ. మన సంఘీయుల్లో తొలి న్యాయవాది శ్రీ అరవ మురళీకృష్ణ. యువతరంలో పిల్లాడి రాగూరు, తాడి సత్యేంద్రకుమార్ (బాలకృష్ణ), అరవ రవీంద్రబాబు (సదాశివం) న్యాయవాదులుగా ప్రాక్టీసు చేస్తున్నారు.

తాడి కోదండ రామ్ :

శాస్త్రీయతను శాస్త్రాన్ని ఔపోశన చేసి గ్రహస్థితుల ఆధారంగా మనిషి జాతకాన్ని రూపొందించి ఉత్తమ ఫలితాలకు, దోష, నివారణకు నాలుగు దవాబ్దాలుగా కృషి చేస్తూ రెమిడిస్టుగా ఖ్యాతి నార్జించినవారు శ్రీ తాడి కోదండరామ్. గత 40 ఏళ్ళుగా దేశవ్యాప్తంగా వార ఫలాలు, శుభలగ్నాలు, వర్జ్యాలు, రాహుకాల నిర్దేశాలను ఉత్తమ గణాంకాలతో సూచిస్తు 'నాడీ జాతకం' పత్రికను నిరాఘాటంగా నడిపిస్తున్నారు. వీరి సేవలకు గుర్తింపుగా మధ్యప్రదేశ్ జ్యోతిష విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటును ఇచ్చి సత్కరించింది. తిరుగులేని నమ్మకానికి అభయమిచ్చే ఆయుధం 'నాడీ జాతకం' పదివేల ప్రతులతో ప్రజల ఆదరాభిమానాలు అందుకొంది.

అరవ సురేష్ కుమార్ :

యువత రాజకీయాల్లోకి రావాలనే మేధావుల పిలుపునందుకొని, నవీన ఆలోచనలతో ముందుకు వచ్చి రాజకీయ దిశాగమనాన్ని మార్చివేసింది యువత. అదిగో అలా రాజకీయ ఆరంగేట్రం చేసి వ్యూహాత్మక ఎత్తుగడలతో రాజకీయ చతురుడైనారు అరవ శ్రీధర్. ఎన్నికల నిబంధనల కారణంగా తన స్థానంలో తన అన్నగారైన అరవ సురేష్‌ను కార్పొరేటర్‌గా గెలిపించి తన సత్తా ఏమిటి ప్రజలకు రుచి చూపించారు. ప్రజా హృదయాల్లో ఎనలేని ప్రేమాభిమానాలు పుష్కలంగా అందుకున్న జక్కంపూడి రామ్మోహన్‌రావు, ఆకుల వీర్రాజు గార్లతో గాఢమైత్రీబంధం. మనుషుల మధ్య మానవ సంబంధాలు బలంగా ఉండాలని కోరుకునే మంచి నాయకత్వ లక్షణాలున్న వీరు శ్రీ అరవ శ్రీధర్.

ప్రజలకు సేవలు చేయటానికి పాలనాపరమైన బాధ్యతలుంటే మంచితోపాటు మేలు చేయటానికి బోల్డంత ఆస్కారం, అవకాశం ఉంటుంది. ఆ క్రమంలోనే ప్రజల చేత రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్‌గా శ్రీ అరవ సురేష్ ఎన్నికై సేవ చేసే భాగ్యాన్ని అందిపుచ్చుకున్నారు. సౌమ్యునిగా వివాద రహితునిగా తన పదవీ కాలాన్ని ప్రజలకోసం వారి సంక్షేమం కోసం దిగ్విజయం చేసారు. తనదైన మార్క్‌ను రాజకీయాల్లో చవి చూపించటం కొత్తగా వచ్చే రాజకీయ ఆశక్తిపరులకు రోల్‌మోడల్‌గా శ్రీ సురేష్ నిలుస్తారు.

కురగంటి సతీష్ :

కార్యశీలత ఉన్న కార్యకర్తను పార్టీ అధిష్టానం తప్పక గుర్తిస్తుంది. తగు స్థానాన్ని కల్పిస్తుంది. విశ్వసనీయతకు ప్రామాణంగా అందలాన్ని అందిపుచ్చుకున్నారు కురగంటి సతీష్. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలాంటి స్థానంలో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్‌గా పోటీచేసి గెలుపును సునాయాసం చేసుకున్నారు శ్రీ సతీష్. బిసి రిజర్వేషన్‌లో టికెట్ దక్కించుకున్నా అన్ని వర్గాల ప్రజల మెప్పుతో మంచి పేరు సంపాదించుకున్నారు. తన డివిజన్‌ను మహిళలకు కేటాయించడం ఆ సీటును సతీష్ భార్య ఈశ్వరికు ఇవ్వడంలో ఆయన పనితనం సేవాభావం మళ్ళీ తన డివిజన్ అభివృద్ధికి శ్రీమతి కూరగంటి ఈశ్వరి కార్పొరేటర్‌గా విజయం సాధించడానికి దోపహదపడేలా చేసింది.

బెజవాడ రాజ్‌కుమార్ :

జీవన విధానం జీవిత పద్ధతులు రాజకీయాలను ప్రభావితం చేస్తాయి. మెరుగైన సమాజం కోసం మెరికల్లాంటి యువత కోసం ఎప్పుడూ సమాజం ఎదురు చూస్తుంటుంది. అటువంటి యువనాయకత్వానికి ఓటుతో బ్రహ్మరథం పడతారు ఓటర్లు. నిర్ణయాత్మక తీర్పుతో బెజవాడ రాజ్‌కుమార్‌ను కార్పొరేటర్‌గా గెలిపించారు. పోటీ ముక్కోణంగా జరిగినా, నువ్వా? నేనా? గా తలబడి విజయాన్ని కైవసం చేసుకొని మన సంఘీయుత స్థానం మంచికి మారుపేరు అనేలా మనమై నిలిచారు.

ఆకుల రామచంద్రరావు (రాంబాబు) :

అక్షరాలు అనంత ఆశయానికి అక్షయదీపాలు. ఆ అక్షర దీపకాంతిలో వేదాల వెలుగులు చదవొచ్చు. ఉపనిషత్తుల ద్వారాలు తెరవొచ్చు. మనసును ఉద్దీపనం

చేసే అనేకానేక సంగతులు విశేషాలు తెలుసుకోవచ్చు. బతుకు మార్గాలు మనిషి లక్ష్యాలు ముక్తికర మార్గాలు తెరవొచ్చు. బతుకు మార్గాలు మనిషి లక్ష్యాలు ముక్తికర మార్గాలు తెరవొచ్చు. అలాంటి ఒకానొక దారిని పుస్తకాల ద్వారా బయలు పరిచారు. 1960లో ఆకుల సూర్యనారాయణ, నరసింహమూర్తి. రంగారావులనే సోదరత్రయం, "లక్ష్మీనారాయణ బుక్ డిపో" చిన్న ప్రచురణ సంస్థను ప్రారంభించారు. సినిమా పాటల పుస్తకాలు, పొడుపు కథలు, వంటల పుస్తకాలు కాలక్షేపానికి, సమయాన్ని సరదా చేసే చిన్న చిన్న పుస్తకాలు అచ్చొత్తి రైల్వే స్టేషన్లలోను, బస్టాండుల్లోను విక్రయించిన అక్షరాల సమరం ఆ సోదరులది. మూడో సోదరుడు ఆకుల రంగారావుగారు చనిపోయే వరకు అంటే ముప్ఫై ఏళ్ళుపాటు 'లక్ష్మీనారాయణ బుక్ డిపో' నడిచింది. ఆ తర్వాత ఆకుల నరసింహమూర్తిగారు 1990లో మోహన్ పబ్లికేషన్స్ స్థాపించడం, తనయుడు రామచంద్రరావు (రాంబాబు) ఆధునికతను అందిపుచ్చుకొని పబ్లిషింగ్ రంగంలో తిరుగులేని ఆధిపత్యాన్ని, ఆధ్యాత్మిక గ్రంధాల పునర్ముద్రణకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. మరుగున పడ్డ రచయితలెందరినో ప్రోత్సాహపరిచి వారి రచనలకు వెలుగుదారి చూపారు.

మోహన్ పబ్లికేషన్స్ అంటే తెలుగు రాష్ట్రాల్లో టాప్ టెన్‌లో ఒకటే కాదు, నెంబర్ వన్ పబ్లిషర్స్‌గా గణతికెక్కారు. షిరిడిలో 'సాయి చరితం' మోహన్ పబ్లికేషన్స్ వారిదే దొరుకుతుందంటే అతిశయోక్తి కాదు. ఐదువందలకు పైగా గ్రంధాలు ముద్రించి అమ్మటం ఒక రికార్డు. అలానే తెలుగు సంవత్సరాలకున్న ఖ్యాతిగా అరవై ఏళ్ళనుంచి పబ్లికేషన్ రంగంలో మన సంఘీయుడచే నడుస్తున్న ఏకైక సంస్థ మోహన్ పబ్లికేషన్స్. ఆధ్యాత్మిక భావాల వ్యాప్తికి పరస్పర వినిమయ భావానికి వేదికగా "www.bhakthibooks.com"ను ఏర్పాటు చేసి అంతర్జాలంలో (ఇంటర్నెట్) కూడా ఆధ్యాత్మిక భావవ్యాప్తికి ఇతోధిక కృషి చేస్తున్నారు. శ్రీ ఆకుల రాంబాబు.

బెజవాడ సత్యనారాయణమూర్తి :

విశ్వమానవతను అన్ని జీవుల్లోను చూడటమే దైవసీయ దర్శనం. ప్రేమతత్త్వాన్ని ప్రతి జీవిలోని ప్రతిష్టించడమే సాయితత్వం. భగవంతుని దగ్గరకు భక్తులు.... విశేషమేమి, లేదు కదా! అదే మనుషుల దగ్గరకు దేవునిని తోడ్కొని పోవడమే సాయిమయంలోని వరం. దేవుని రూపాన్ని మనిషిలో చూడటం, మనిషిలో దేవుణ్ణి

ప్రతిష్టించడమే మంచి చెడ్డలకు మార్గమని ఉపదేశించిన 'షిరిడి సాయిబాబా, ఆలయాన్ని అరవై మూడేళ్ళ క్రితం మోరంపూడిలో శ్రీ బెజవాడ సత్యనారాయణమూర్తి (సత్యం) సొంత వ్యయంతో నెలకొల్పడం, తమలోని అత్యుత్తమ భక్తి ప్రపత్తులకు నిదర్శనం. ఒక రకంగా చెప్పాలంటే గోదావరి తీరంలో తొట్టతొలి సాయి ఆలయాన్ని 'బెజవాడ' వారు నిర్మించిడం సాయిప్రభుతకు తార్కాణం. ప్రతి సంవత్సరం జనవరి 26 నుంచి వరుసగా 3 రోజులపాటు ఉత్సవాలు, ప్రతి గురువారం ఆలయం వద్ద అన్న సమారాధన జరిపిస్తున్నారు. మూడో తరం ప్రతినిదిగా సత్యంగారి మనవడు బెజవాడ సత్యసాయి త్రినాధ్ సాయి నామ వ్యాప్తికి కృషి చేస్తున్నారు.

అరవ అమరనాథ్ :

పని తెలిసిన బైండర్ చిన్న షాపును తెరిచి, తన జ్ఞానం, మిత్రుల ప్రోద్బలం తర్వాత భగవంతుని కృపతో ప్రింటింగ్ ప్రెస్‌ను నెలకొల్పి ఆదర్శపాత్రులయ్యారు, ఆయనే అమరనాథ్ ముద్దుగా పిలుచుకునే రమేష్ అరవ వెంకట రమణ గారి కుమార్డు. సుమతి శతకకారుడు చెప్పిన "పుత్రోత్సాహము తండ్రికి / పుత్రుడు జన్మించినపుడు పుట్టదు, జనులా / పుత్రుని గనుగొని పొగడగ / పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ" నిజం చేసారు. కొన్నది సింగిల్ కలర్ ఆఫ్‌సెట్ మిషన్. దానిపై ఫోర్ కలర్స్ ప్రింట్ చేసిన పనితనం అమర్‌నాథ్ ప్రతిభ అయింది. దాన్ని ప్రోత్సాహ పరిచారు మోహన్ పబ్లికేషన్స్ అధినేత రాంబాబు. అంతే వెనుదిరిగి చూడలేదు. లేటెస్టు టెక్నాలజీ కల్గిన ఫోర్ కలర్ మిషన్‌తో ముద్రణ రంగంలో దూసుకుపోతున్నారు. తనే కాకుండా పదిహేనుమందికి ఉపాధి కల్పిస్తూ పరోక్షంగా పది కుటుంబాలకు పోషణ భరోసాను కల్పిస్తున్నారు. ప్రింటింగ్ మిషన్‌తో పాటు 'లామినేషన్' కేలండర్లకు 'రిమ్మింగ్' అనుబంధ పరిశ్రమల్ని కూడా నిర్వహిస్తున్నారు. రెండు దశాబ్దాల కాలం, వినూత్న మార్పుల్ని ఆహ్వానిస్తూ నూతన సాంకేతిక జ్ఞానాన్ని అందిపుచ్చుకున్నారు. "ఆలోచనల్లో ముందుంటాం! అవకాశాలు అందిపుచ్చుకుంటాం! మన ప్రగతి ద్వారాలు మనకు తెరుచుకుందాం! ఇదీ మన ఔత్సాహిక పారిశ్రామిక వేత్త అరవ రమేష్‌లోని శ్రమ బీజాలు.

తాడి సురేష్ :

పుష్కరాలు పన్నెండేళ్ళకోమారు వస్తాయి. గోదావరి పుష్కరాలకో ప్రత్యేకత ప్రాముఖ్యత ఉన్న కారణంగా దేశం నలుమూలల నుంచే కాక దేశ విదేశాల్లోని

హిందువులెందరో వస్తారు. పుణ్యం కొరకు కాకపోయినా పవిత్ర కార్యానికి వచ్చే భక్తులకు, యాత్రికులకు అన్నానికి లోటు లేకుండా చెయ్యాలనుకున్నారు యువ వ్యాపారవేత్త తాడి సురేష్. గోదావరి మహా పుష్కరాలు 12 రోజులు 24 గంటలు ఎంతమంది వచ్చినా ఎవరెన్నిసార్లు తిన్నా లేదనకుండా పొయ్యిమీద ఎసరు మరగాల్సిందే, వడ్డన సాగాల్సిందే. ప్రభుత్వం ధార్మిక సంస్థలతో అన్నదాన కార్యక్రమం చేపట్టినప్పటికి "అన్న సమారాధన" పదానికి సరైన నిర్వచనం చేకూర్చారు శ్రీ సురేష్. 12 రోజులు 16 లక్షలు వ్యయం కాగలదనుకున్న బడ్జెట్ 20 లక్షల అంచనాకు చేరుకున్నప్పటికీ, వెనుకడుగు వెయ్యని కారుణ్యమూర్తి. ఇంకని గోదావరి వాడి! జంకని సురేష్ తాడి! ఆపన్నతకు అంటిన వేడి! అన్నదాతకు వందనం, పవిత్ర కార్యానికి దక్కిన గౌరవం, అన్నార్తుల నుంచి అందుకున్న అభిమానం. ఇవే ప్రతిఫలాపేక్షలేని బహుమానం.

అరవ అనిల్‌కుమార్ :

ప్రపంచ కళలకు ఆదికావ్యం భరతుని నాట్యశాస్త్రం. మానవజాతికి సంస్కృతిని సభ్యతను నేర్పింది మన శాస్త్రాలే. బ్రహ్మ సృష్టించిన నాట్యవేదం అదే మన నాట్య శాస్త్రం. అది పంచమ వేదంగా సృష్టించబడింది. అభినయాన్ని, అంగికాన్ని అంతరంగ ఉద్దీపనల్ని మోములో ఆహ్లాదంగా పలికించగలిగే నాట్యాన్ని వృత్తిగా స్వీకరించారు, సోషల్ గ్రాడ్యుయేషన్‌తో పాటు లా గ్రాడ్యుయేట్ అరవ అనిల్ కుమార్. మక్కువ కొద్దీ ఈ రంగం శిష్యుల్ని ప్రవీణులుగా తీర్చిదిద్ది ఉత్తమ నాట్యాచార్యుడైనారు. ప్రతిష్టాత్మకమైన అవార్డులు, పటిష్టమైన సృజనాత్మక కార్యక్రమాలు ఎన్నెన్నో రివార్డులు తన ఖాతాలో జమ చేసుకున్నారు. ఉత్తమ కళాభిరుచి కల్గిన మేటి నాట్యగురువు మన సంఘీయుల్లో ఒక్కరే శ్రీ అరవ అనిల్.

అరవ సుబ్బయ్య :

అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఆకలికి కులాన్నో మతాన్నో అన్నదానంలోకి 'అంటు' కట్టి సత్రంలోకి ప్రతిష్టించడం ఇష్టంలేని సర్వమానవ శ్రేయోభిలాషి శ్రీ అరవ సుబ్బయ్య. 30 ఏళ్ళక్రితం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి తీర్థానికి వచ్చే భక్తులకు అన్నదాన సత్రాలు పెట్టి ఆయా కులస్తులకు మాత్రమే పెట్టడం కష్టంగా తోచింది. అప్పుడు వచ్చిన ఆలోచన తన స్నేహితులతో కలిసి ఆకలికి కులం వద్దంటూ "రాజమండ్రి అన్నదాన సత్రం" పేరుతో అన్నసమారాధన చేయడం

ఇప్పటికీ నడుస్తున్న విధానం. రాజమండ్రి కీర్తిని అందరి సహకారంతో పరిఢవిల్ల చేస్తున్నారు శ్రీ సుబ్బయ్య.

మామిడిపల్లి రామకృష్ణ :

తొలితరం అందించిన స్ఫూర్తిని ఆదర్శంగా అందుకొని అడుగులు వేస్తున్నారు నేటితరం వ్యాపారస్తులు. అందుకొన్న వ్యాపారం బాణాసంచి ఆచరిస్తున్నవారు మామిడిపల్లి రామకృష్ణ, తాడి సురేష్‌లు. అరవ సుబ్బరాజుగారి హయాంలో వెలుగొందిన కాంతిని ఒడిసి పట్టుకున్నారు వీరు. రాజమహేంద్రవరంలో భారీ బాణాసంచా వ్యాపారం కొనసాగిస్తున్నారంటే ముందు నడిచి వెళ్ళినవారి అడుగు జాడలు ఉన్నాయి. ముందు తరాలకు ఇవి బాటలుగానే ఉంటాయి. బాగును కోరే చెపుతాయి.

బెజవాడ వెంకటేశ్వరరావు (బాబు) :

ఓ బంగారు నగ కావాలనుకునే రోజుల్లో బంగారం కొని కంసాలి దగ్గరకెళ్ళి తయారు అంటే అమ్మబాబోయ్ అనుకునే రోజుల్లోకి బెంగాల్ కళాకారుల మిషన్‌చేతబడి భళారే అనిపించుకుంటే వన్‌గ్రామ్ గోల్డ్ నగలు తీసిపోవు. అదిగో అలాంటి నగలకు పెద్ద షోరూం 'బాబు ఫ్యాన్సీ. ఖర్చు ఉండదు, ముచ్చటా బోల్డెంత. గోల్డ్ కవరింగ్‌నగలకు పెట్టింది పేరు. వెండి వస్తువులు సైతం కోటెడ్ రూపంలో కావల్సినవి లభిస్తాయి పెళ్ళికూతురు నగలు కూడా అద్దెకు లభించే వీలుగా ఈ నగలు ప్రాచుర్యం పొందాయి. చిరువ్యాపారి బెజవాడ వెంకటేశ్వరరావు (బాబు) అంచెలంచెలుగా వ్యాపార రంగంలో విస్తరించారు. కుమారుడు ఎనస్థిషియన్‌గా కుమార్తెలు ఇద్దరూ వైద్యులే. పెద్దమ్మాయి అల్లుడు ఇంగ్లాండ్‌లో స్థిరపడ్డారు. చిన్న కుమార్తె గైనకాలజిస్టుగా అల్లుడు పిడియాట్రిషియన్‌గా విజయవాడలో వైద్యసేవలు అందిస్తున్నారు.

అరవ సత్యన్నారాయణమూర్తి (సుగంధి కార్నర్) :

భక్తిలో సాగిలపడిపోతాం. పూజకు ప్రణమిల్లుతాం. అది మనలోని ఆధ్యాత్మిక శక్తి. మనిషిలోకి భక్తిప్రపత్తిని సుగంధం చేస్తున్నారు. 40 ఏళ్ళుగా ముక్తికర సమాజానికి శ్రీ అరవ వారే సుగంధి కార్నర్ అధినేత అరవ సత్యనారాయణ. ఇలవేల్పుని కొలవటానికైనా ఇష్టదైవాన్ని ప్రార్థించటానికైనా ఒట్టి చేతులతో నమస్కరిస్తే చాలదు.

వాటికెన్నో కావాలి పూజాద్రవ్యాలు. దీపం వెలిగించటానికి ఒత్తి ఎంత అవసరమో నుదుటిన రాసుకునే విభూతిపండు, కుంకుమ అంతే అవసరం. శబరిమలైకి వెళ్ళే అయ్యప్పమాల ధారణ దారులకు కావల్సిన పూజా సామగ్రిని మొట్టమొదట సమకూర్చింది సుగంధి కార్నరే.

సంఘానికి సమాజానికి మేలు చేసి కీర్తి నార్జించారు మన సంఘీయులు. చరిత్ర పుటల్లో మన పేజీలు నిండుదనంతో వర్ధిల్లాయి. ఆ గొప్పదనపు మాధుర్యాన్ని సగర్వంగా ప్రకటించుకొనే భావాలు ఈ పుటల్లోని సారంగా తేటతెల్లమవుతాయి. మొదటి భాగంలో మన సంఘీయుల్లో కొందరు కీర్తినార్జించుకొని స్వర్గస్తులైన వారిని స్మరించుకుంటే, రెండవ భాగంలో అనేకానేక సేవలతో, కార్యక్రమాలతో ప్రభావితం చేస్తున్న వార్ని పరిచయం చేసాం. మన సంఘీయులు మనకు పరిచయం అక్కర్లేదు. అయితే చుట్టు ఉన్న సమాజానికి ఇదీ మా వాళ్ళ ప్రతిభ. ఇదీ మా సామర్థ్యం. ఇదీ మా చతురత. ఇదీ మా ఘనత. ఇదీ మా అభిమానం, ఇదీ మా అనుబంధం అని గర్వంగానో గాంఢ్రిద్దామనో కాదు, కాని మా వాళ్ళు, వీళ్ళూ అని చెప్పిన విషయాలు.

మహనీయులే మనకు స్ఫూర్తిదాతలు కావాలని, భవితకు మాటిద్దాం!

తెలుసున్న వారినందరిని పలకరించి సేకరించిన సమాచారం. పరిధికి లోబడి లిఖించిన విషయాలు. ఎవరిమైనా మరిచిపోయున్న అది మా తప్పిదము కాదని ప్రయత్నలోపంగానే పరిగణించాలని మా విన్నపం. ఈ పుస్తకంలోకి ముఖ్యులైన ప్రముఖులైన వారి వివరాలు రాకుంటే ద్వితీయ ముద్రణలో ఆ లోటును సవరించుకుంటామని సంఘీయులందరికి హామినిస్తున్నాం.

'బుక్కా భరణి' పుస్తకాన్ని సమగ్రంగా సంపూర్ణంగా తెచ్చేప్రయత్నంలో చిగురుపాటి తప్పులు దొర్లినా వాటిని సహృదయంతో మన్నించమని మా విన్నపం.



మన కులస్థులు

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్య సమరయోధులు

గౌరవనీయులైన

శ్రీ అరవ ఆదినారాయణమూర్తి గారిని

2 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి

స్వాగతం పలికి ఇంటికి తీసుకువస్తున్నవారు

ఆంధ్రకేసరి " టంగుటూరి ప్రకాశం పంతులు" గారు

మరియు

కె.ఎస్. నరసింహం గారు, బెజవాడ వెంకన్న గారు

పట్టణంలో ప్రముఖులు పాల్గొని అరవ ఆదినారాయణ మూర్తి గారిని

తీసుకొని వస్తున్న చిత్రమిది.



కీ॥శే॥ అరవ తిరుపతిరాయుడు గారు కీ॥శే॥ శ్రీమతి మంగాయమ్మ గారు

అరవ తిరుపతిరాయుడు గారు
తన భార్య అయిన అరవ మంగాయమ్మ గారి పేర్న
1935 సం॥రములో రూ॥10,000/- ఖరీదు పెట్టి స్థలం కొని
రూ॥ 6000/- లతో భవనమును నిర్మించి దానికి కాంగ్రెస్ భవన్
అని నామకరణము చేసి అనేక సేవా కార్యక్రమములు చేసి
అనేక భజన కార్యక్రమములు అనేక శుభకార్యములు కొన్నివందల
వివాహములు ఆ భవనంలో జరిగినవి. దానికి దరిమిలా
ట్రస్టు బోర్డ్ వారు అరవ మంగాయమ్మ తిరుపతిరాయుడు
కళ్యాణ మండపం అని పేరు మార్చిన పిదప అనేక శుభకార్యములు
వివాహములు జరిగినవి. 2000 సం॥లో భవనం శిధిలం
అయిపోవటం వల్ల 2011 సం॥రములో
భవనం పడగొట్టడం జరిగింది
అరవ తిరుపతి రాయుడు బాటలో మరల భవనం నిర్మాణం చేసి
పునరంకితం అవుదాం.


నూతన ట్రస్టుబోర్డ్

ఆరెం శ్రీనాథ్ సత్యశ్రీనివాస్ రావు,
అరవ తిరుపతిరాయుడు,
బిజవాడ అశోక్,
వేమవరెడ్డి శ్రీనాథ్ వెంకటేశ్వరరావు,
వేమవరెడ్డి జగన్మోహన్ (అధ్యక్షుడు)




కురగంటి సతీష్, Ex. Corporator
Convenor, State MBC Sankshema Sangham
CELL: 9866182788
శ్రీమతి ఈశ్వరి, 25 Div. Corporator
CELL: 9490792525
Dr.No. 35-2-2, Mothe vari Lane, Mangalavarapu peta
Rajamahendravaram


బెజవాడ రాజ్‌కుమార్
24 వ డివిజన్ కార్పోరేటర్
(తెలుగుదేశం)
రాజమహేంద్రవరం
ఫోన్:8099999722
9246652722



బెజవాడ
బెజవాడ రంగారావు
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వాహక కార్యదర్శి
రాజమహేంద్రవరం
సెల్: 9440694498
డోర్.నెం.30-7-16/ఎ, ముమ్మిడి వారి వీధి
రాజమహేంద్రవరం


అరవ సురేష్ కుమార్
24 వ డివిజన్, మాజీ కార్పొరేటర్
రాజమహేంద్రవరం
సెల్: 9348883337
9246763340



జ్యోతిష వాచస్పతి బిరుదాంకితులు
నవ్యాంధ్రప్రదేశ్ లో
మొట్టమొదటి సారి జ్యోతిషంలో
గౌరవ డాక్టరేట్ పొందిన ఏకైక వ్యక్తి మన
తాడి కోదండరామ్
సీతమ్మ సందు
రాజమహేంద్రవరం
సెల్: 9290096270



అరవ సుబ్బరాజు
Founder
ARAVA SUBBARAJU AGENCIES
Pro. ARAVA GOPALA KRISHNA
Exclusive Luggage Show Room
Ph: 0883-6652240
email:aravasubbaraju@gmail.com
VIP
Skybags
ALFA
Aristocrat LUGGAGE
safari
AMERICAN TOURISTER
Suitcase, Travelling, School & College Bags and Rain Wear
We Undertake Institutions Orders
10-15-13, Main Road, Rajamahendravaram



కీ॥శే॥ బెజవాడ వెంకన్న గారు శ్రీమతి మాణిక్యం
బెజవాడ రంగారావు శ్రీమతి నాగలక్ష్మి
1981 లో కాంగ్రెస్ పార్టీ రాజకీయ రంగ ప్రవేశం , 1991-94 రాజమండ్రీ క్షేత్ర పాలకుడయిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి ధర్మకర్తల మండలి సభ్యునిగా, 1990-91 ది రాజమండ్రీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ లిమిటెడ్ కోశాధికారిగా, మాజీ మంత్రి భాట్టం శ్రీ రామమూర్తి గారి చేతుల మీదుగా 2000 సం॥లో సోషల్ సర్వీస్ అవార్డు, సత్కారం పొందారు. నగర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా 2003 నుండి 2016 వరకు, ఇప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్నారు.
డోర్. నెం. 30-7-16/ఎ, ముమ్మిడి వారి వీధి, రాజమహేంద్రవరం
సెల్: 9440694498


అరవ సర్వేశ్వరరావు
శ్రీమతి సత్యవాణి
అభినందనలతో
డోర్. నెం. 30-7-16
ముమ్మిడి వారి వీధి. రాజమహేంద్రవరం
సెల్: 9348184237


కీ॥శే॥ పిల్లాడి గంగరాజు గారు
శ్రీమతి కీ॥శే॥ రత్నావతి గారు
పిల్లాడి వీరవెంకటరమణ
సెల్: 9704732775
శ్రీమతి సరోజ లక్ష్మి
లహరి
A1 పూజా సామగ్రి వనమూలికలు షాపు
శంకుస్థాపన సామానులు
హోమం సామానులు
ప్రతిష్ఠ సామానులు
పెండ్లి సామానులు నోముసామానులు
అయ్యప్పమాలలు భవానీ మాలలు
పిల్లాడి రాజేంద్ర కుమార్
సెల్: 9030813134
శ్రీమతి లక్ష్మీప్రసన్న
మా వద్ద ప్రముఖ టి.వి. చానెళ్ళలో చెప్పబడే ఆయుర్వేద వనమూలికల రకాలు
మరియు ఇతర సామగ్రి దొరుకు ప్రత్యేకమైన షాపు
లహరి
A1 బ్యాగ్స్
హోల్ సేల్
పిల్లాడి సుధీర్ కుమార్
సెల్: 9000156389
శ్రీమతి హేమ నాగసుందరి
సెల్: 7036921590
మోచీ వీధి, రాజమహేంద్రవరం



కీ॥శే॥ తాడి శ్రీరామమూర్తి గారు
కీ॥శే॥ శ్రీమతి బుల్లి రావాయమ్మ గారు

తాడి వెంకటస్వామి
సెల్ : 9866456538
శ్రీమతి సత్యవాణి
సెల్ : 8520811693





మువ్వా శ్రీరామచంద్రమూర్తి
శ్రీమతి రామలక్ష్మి
గాయత్రి, ఉషా నాగశ్రీ
సాయి కార్తీక్
సెల్ : 8341418808
7396778282

పిల్లాడి సుధీర్ కుమార్
శ్రీమతి హేమనాగ సుందరి
వేద రజనీష్, సాకేత్
సెల్ : 9000156389
7036921590



తాడి వెంకటస్వామి, డోర్.నెం. 8-15-17/5, వంకాయలవారి వీధి
రాజమహేంద్రవరం


కీ॥శే॥ కురుమద్దాల వీరయ్య
కీ॥శే॥ శ్రీమతి వెంకటరత్తమ్మ
(మోటూరు)
కురుమద్దాల వెంకటనారాయణ
కీ॥శే॥ శ్రీమతి సీతా రావమ్మ
ఫోన్: 0883-2425020
కురుమద్దాల కుటుంబరావు
సెల్: 9866495126
శ్రీమతి ఉమాదేవి
సెల్: 9492817140
అరవ కృష్ణకుమార్
సెల్: 9866456474
శ్రీమతి సుమలతదేవి
సెల్: 9490358890
రమ్యశ్రీ
కళ్యాణ్ రంజిత్
ఉజ్వల శుక్రుత
కురుమద్దాల కుటుంబరావు
డోర్.నెం. 8-15-17/4 వంకాయలవారి వీధి, రాజమహేంద్రవరం



కీ.శే. బెజవాడ వెంకన్న గారు
శ్రీమతి రాఘవమ్మ గారు
ప్రముఖ వ్యాపార వేత్త
బెజవాడ వెంకన్న & సన్స్, వ్యవస్థాపకులు



కీ.శే. శ్రీమతి దేవనశెట్టి
రాహాయమ్మ గారు




కీ.శే. బెజవాడ వీర్రాజు గారు
కీ.శే. శ్రీమతి సీతారామయమ్మ గారు



శ్రీ దేవనశెట్టి నాగేశ్వరరావు గారు
శ్రీమతి సుజాత గారు
ఫోన్: 9581624079



శ్రీ దేవనశెట్టి నాగేశ్వరరావు గారు & ఫ్యామిలీ


దేవనశెట్టి జగన్మోహన్ & ఫ్యామిలీ
ఫోన్: 8888766699
దేవనశెట్టి వెంకటేశ్వర్లు
ఫోన్: 9849562716, 9290355965
శ్రీమతి లలితాదేవి, ఫోన్: 8328000490
హరిప్రియ, మానస
ఫోన్: 0883-2473296
బెజవాడ వెంకన్న & సన్స్
ప్రొ. దేవనశెట్టి నాగేశ్వరరావు & సన్స్
ఎక్కౌంట్ బుక్స్, ఫ్యాన్సీ, స్టేషనరీ & జనరల్ మర్చంట్స్
మీ ఆర్డరుపై స్పెషల్ ఎక్కౌంట్ బుక్స్ తయారు చేసి ఇవ్వగలము
డో.నెం. 31-10-19, కె.వి.ఆర్. స్వామి రోడ్ సెంటర్
రాజమహేంద్రవరం



కీ.శే. బెజవాడ వెంకన్న గారు కీ.శే. శ్రీమతి రాఘవమ్మ గారు



కీ.శే. బెజవాడ పెద వెంకటస్వామి గారు కీ.శే. శ్రీమతి సూర్యకాంతం



బెజవాడ వెంకటేశ్వరరావు, సెల్: 9581679008
శ్రీమతి రత్నం

బాబి ఫ్యాన్సీ & కంగన్ హాల్

ప్రొ. బెజవాడ త్రినాథ స్వామి, సెల్: 9291752426
షాపు నెం. 14, మున్సిపల్ ఆఫీసు దగ్గర, రాజమహేంద్రవరం

బెజవాడ త్రినాథ స్వామి, డోర్.నెం.32-1-41/ఎ, కె.వి.ఆర్.స్వామి రోడ్
రాజమహేంద్రవరం




బెజవాడ వెంకటస్వామి (చిన్నబాబు) శ్రీమతి సీతా కుమారి
సెల్: 9291395920
బెజవాడ రాజేష్ శ్రీమతి సత్యవతి చి॥అక్షయ కుమార్,
రామాంజనేయ (రాము), అరవ నాగేంద్రకుమార్ శ్రీమతి సునీత
చి॥లు గోపికృష్ణసాయి, గాయత్రి ఐశ్వర్య బాలసుబ్రహ్మణ్యం వివేక్, వైష్ణవి



బెజవాడ శ్రీనాథస్వామి శ్రీమతి సత్యవతి, సెల్: 9291752426
బెజవాడ జి.వి.యన్. మణికంఠ (గణేష్) శ్రీమతి సాయి హంసలేఖ
పిల్లాడి నాగబాబు శ్రీమతి శిరీష, చి॥ హాసీష

కీ॥శే॥ ఆకుల వెంకటేశ్వరరావు గారు
శ్రీమతి వీరభద్రమ్మ
ఆకుల నాగరాజ్ కుమార్
సెల్: 9948275995
శ్రీమతి ఛాయా రత్నమాల (బుజ్జి)
సెల్: 9505067997
ఆకుల బాల షణ్ముక్




బుక్కా యువజన సంఘం,
2009 సం॥ నుండి
ఆకుల పాపసాయి త్రినాథ్
ప్రెసిడెంట్
సెల్: 9440565750
పిల్లాడి V.N.T రాజేష్ M.B.A
సెక్రటరీ
సెల్: 9441072964
ఆకుల త్రినాథబాబు
వైస్ ప్రెసిడెంట్
సెల్: 8309084452
పిల్లాడి N.N.ఠాగూర్ M.Com., B.L.
వైస్ ప్రెసిడెంట్
సెల్: 9885455981

రాజమండ్రి, రి. 5/85

కార్యవర్గ సభ్యులు



దేవనశెట్టి సురేష్ కుమార్
జాయింట్ సెక్రటరీ
సెల్: 7013685956



పిల్లాడి రాజేంద్రకుమార్
జాయింట్ సెక్రటరీ
సెల్: 9030813134



అరవ రజనీ కుమార్
జాయింట్ సెక్రటరీ
సెల్: 9849690098



తాడి మోహన్‌పూర్ణ చంద్
జాయింట్ సెక్రటరీ
సెల్: 9849007327




కురగంటి సంతోష్‌కుమార్
కోశాధికారి
సెల్: 9848491510



Dr. P.S.V.T.R.K. పరమహంస
M.B.B.S., D.AC., F.C.G.P., F.C.C.P, D Mag
Chairman : Sowbhagya Nursing Home
Direcrtor : GSL Medical College
President : D.N. Free Maternity Home
President : Arogya Bharathi, E.G.Dist
President : Bharath Vikas Parishad, RJY
Health Advisor : Dhanush Health Care
సెల్: 9885169287
Dr. P.V. Chaithanya M.D.,
Anaesthesia
Dr. D.R. Sri Thulasi M.P.T
Neuro
సౌభాగ్య నర్సింగ్ హోం
బిస్తా వీధి, అప్సరా థియేటర్ వెనుక, రాజమహేంద్రవరం


విజయలక్ష్మి గ్లాస్ హౌస్
వ్యవస్థాపకులు
మామిడిపల్లి రామేశ్వరరావు & సన్స్
సెల్ : 9246656600
0883 6666700
ఫ్యాన్సీ రకాలు
గాజు గ్లాసులు
కిరోసిన్ లైట్లు
గాజు సీసాలు
కిరోసిన్ చిమ్నీలు
ప్లాస్టిక్ రకాలు
కిరోసిన్ స్టవ్‌లు
కర్పూరపు దండలు
తాళం కప్పలు
సూట్ కేసులు
డోర్.నెం. 32-1-28/2, కె.వి.ఆర్. స్వామి రోడ్
రాజమహేంద్రవరం


విజయలక్ష్మి గ్లాస్ హౌస్ వారి
విజయలక్ష్మి ఫైర్ వర్క్స్
మామిడిపల్లి రామకృష్ణ
శివకాశి
దీపావళి బాణాసంచా
హోల్‌సేల్ వ్యాపారము
గొడౌన్ మరియు సేల్స్ పాయింట్ రాధేయపాలెం
మోరంపూడి నుండి శాటిలైట్ సిటీ వెళ్ళు దారిలో పెళ్లి సుబ్రహ్మణ్యం గారి తోటలో
రాధేయపాలెం వెళ్ళుటకు దారి
కవలగొయ్యి → పిడింగొయ్యి → శ్రీ కృష్ణపట్నం → రాధేయపాలెం
పోలీస్ క్వార్టర్స్ → శ్రీరాంపురం → శ్రీ కృష్ణపట్నం → రాధేయపాలెం
శాటిలైట్ సిటీ → పుణ్యక్షేత్రం → శ్రీ కృష్ణపట్నం → రాధేయపాలెం
జి.ఎస్.ఎల్. ఆసుపత్రి ప్రక్క నుండి → చక్రద్వారబంధం → రాధేయపాలెం
సేల్స్ పాయింట్
మోరంపూడి నుండి శాటిలైట్ సిటీ వెళ్ళు దారిలో పెళ్లి సుబ్రహ్మణ్యం గారి తోటలో
సెల్: 9246656600, 9246654080


బాబు
షాపింగ్‌మాల్
5 అంతస్థుల బిల్డింగ్
ప్రా. బెజవాడ వెంకటేశ్వరరావు
సెల్: 9014546799
9989879699
1 గ్రాము బంగారు నగలు
వడ్డాణాలు, అరవంకీలు, రాళ్ళ నక్లెస్‌లు,
రాళ్ళ గాజులు, రాళ్ళ హారాలు, రాళ్ళ పట్టాలు,
నల్లపూసల చైన్లు, సాదా హారాలు, సాదా నక్లెస్‌లు
లేడీస్ మేకప్ సామానులు
ఫౌండేషన్ క్రీమ్స్, కేక్ పౌడర్, మేకప్ కిట్స్,
లిప్‌స్టిక్‌లు గోళ్ళ రంగులు, మస్కర, ఐ-లీనర్,
అన్నిరకముల మేకప్ సామానులు లభించును
రాజస్థాన్ వైట్ మెటల్
దేవుడి పీటలు, దేవుడి బొమ్మలు,
దేవుడి సింహాసనంశుభకార్యములకు
పంచిపెట్టు సామాన్లు, టాయిలెట్ బాక్సులు,
దేవుని మందిరములు అన్నిరకములు లభించును.
వైట్‌మెటల్
దీపారాధన కుందులు, వెండి మోడల్ కంచాలు
పూజా సామాన్లు, వెండి మోడల్ గ్లాసులు,
పన్నీర్ బుడ్డి, గంధం గిన్నె లభించును.


ఫ్యాన్సీ సెంటర్
డోర్.నెం. 32-1-118
కె.వి.ఆర్.స్వామి రోడ్
రాజమహేంద్రవరం
చిన్న పిల్లల టోయిస్ షోరూం కలదు
స్కూల్ కాలేజ్ బ్యాగ్స్, మరియు లేడీస్ హేండ్ బ్యాగ్స్
లేడీస్ పర్సులు షోరూం కలదు
శుభకార్యములకు పంచిపెట్టు గిఫ్ట్ ఆర్టికల్స్ షోరూమ్ కలదు
దేవుడి విగ్రహాలకు కావలసిన సాదావి, రాళ్ళవి నగలు
లభించును
జెంట్స్ మరియు లేడీస్ విగ్గులు దొరుకును
పెళ్ళిళ్ళకు కర్పూర దండలు, తెరచాపలు, ఫ్యాన్సీ మోడల్స్
కొబ్బరి బొండాలు, ఫ్యాన్సీ మోడల్స్ కొబ్బరి కురిడీలు
పెండ్లి కూతురు బుట్ట మొదలగునవి లభించును.
అన్ని ఫ్యాన్సీ మోడల్స్ లో రకాలు లభించును.
గాజుల షోరూమ్
ప్రత్యేకముగా కలదు


ప్రొ. బెజవాడ వీరవెంకట నాగ చరేంద్ర కుమార్
సెల్: 9030041477
మీనాక్షి ఫ్యాన్సీ సెంటర్
డ్యాన్స్ నగల షోరూం
మా వద్ద 1 గ్రాము బంగారంతో చేసిన నగలు
నమ్మకమైన ఏకైక గ్యారంటీ నగల షాపు
కీ॥శే॥ బెజవాడ శ్యామలరావు గారు
బంగారపు నగల షాపుల దగ్గర, మెయిన్ రోడ్, రాజమహేంద్రవరం
రాజు ఫ్యాన్సీ ఎంపోరియమ్
హోల్‌సేల్ & రిటైల్
డ్యాన్స్ నగల షోరూం
మా వద్ద అమ్మవారు నగలు, రాళ్ళు, కిరీటములు
రాళ్ళ హారాలుచ అభయ హస్తాలు, రాళ్ళ త్రిశూలాలు
రాళ్ళ నత్తు, అర్ధపూస, తిలకములు, మూడునామాలు
కవచములు, అన్ని రకములు అమ్మబడును. ఒక గ్రాము
చేసిన నగలు, రాళ్ళ గాజులు, రాళ్ళ అరవంకీలు
రాళ్ళ జడలు, రాళ్ళ రాగిడీలు, రాళ్ళ వడ్డేలు, రాజస్థాన్
గాజులు, నక్లీసులు, రాజస్థాన్ చెయిన్‌లు, హారములు
చిలకలపూడి చెయినులు, చిలకలపూడి గాజులు
మంచి ముత్యాల గాజులు, మంచి ముత్యాల హారములు
జడగంటలు, అమెరికన్ డైమండ్ సెట్స్ ఇవిగాక
మీకు ఆశ్చర్యము కలిగించే ఎన్నో రకాల
ఫ్యాన్సీ ఐటమ్స్ లభించును
కీ॥శే॥ బెజవాడ రాము గారు
ప్రొ. బెజవాడ మహేష్ బాబు (బంగారం)
సెల్: 8886556066
బంగారపు నగల షాపుల దగ్గర, మెయిన్ రోడ్, రాజమహేంద్రవరం



కీ.శే. బెజవాడ చిన్న వీర్రాజు గారు, కీ.శే. శ్రీమతి కృష్ణాభాయి
బెజవాడ వెంకటేశ్వరరావు (బాబు),
సెల్: 9014546799, 9989879699
శ్రీమతి శేషుకుమారి, సెల్: 9848755569
డా॥ బెజవాడ వీర వెంకట నాగ మహేంద్ర, M.B.B.S., M.D
సెల్: 9848164899
శ్రీమతి చైతన్య, M.B.A
చి॥ మోక్షిత్
బెజవాడ వెంకటేశ్వరరావు (బాబు)
డోర్. నెం. 32-1-118, కె.వి.ఆర్. స్వామి రోడ్, రాజమహేంద్రవరం



కీ॥శే॥ బెజవాడ సూర్యారావు కీ॥శే॥ శ్రీమతి వీర్రాజు
కీ॥శే॥ బెజవాడ వెంకన్న గారు
శ్రీమతి రాఘవమ్మ గారు
బెజవాడ కాశీ విశ్వేశ్వరరావు
శ్రీమతి వరలక్ష్మి
సెల్: 9397905591
బెజవాడ నాగ సూర్య అయ్యప్ప
శ్రీమతి లక్ష్మీప్రియాంక
ఇషిత
సెల్: 9642758188
బెజవాడ నాగేశ్వరరావు (పెదబాబు)
శ్రీమతి రాజేశ్వరి
సెల్: 9492165582
బెజవాడ కాశీ విశ్వేశ్వరరావు
డోర్.నెం. 35-5-35, శింగంశెట్టి అపార్టుమెంట్
